# యూరియా కోసం అన్నదాతల గోస






# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శనివారం 16 ఆగస్టు 2025 పేజీలు : 10

# ప్రజా పాలనకు అండగా నిలవాలి

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రతి తెలంగాణ బిడ్డ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తుంది ఇది నిరంతర ప్రక్రియ అని,కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగింది నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది.. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం



# మెదక్‌లో ఎగిరిన మువ్వన్నెల జండా




ఘనంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జి. వివేక్ వెంకటస్వామి

పోలీసుల గౌరవ వందనం స్వీకరణ

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమగ్ర సమాచారాన్ని వివరించిన మంత్రివర్యులు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

# సంగారెడ్డి జిల్లాలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



# ఎస్ ఆర్ కె డైరీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నుల పంపిణీ

వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ శివరామకృష్ణ

**ప్రజా జ్యోతి వర్గల్ ఆగస్టు 15:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వర్గల్ మండలం కేంద్రంలో గల ఎస్ ఆర్ కే డైరీలో ఘనంగా నిర్వహించారు. ఎస్ ఆర్ కేడైరీలో త్రివర్ణ పతాకం చైర్మన్ శివరామకృష్ణ ఎగరవేశారు అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. కంపెనీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు ఇచ్చారు. చైర్మన్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల పోరాటపాటి పట్టిమ వల్లే ఈరోజు స్వాతంత్రం సిద్ధించిందని తెలిపారు. ఎస్ ఆర్ కే డైరీ ని అభివృద్ధి పథంలో నడిపించాలని కంపెనీ ప్రతినిధులను కోరారు ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సతీష్ రెడ్డి మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

– దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**రాయపోల్,ఆగస్టు 15( ప్రజా జ్యోతి):**అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన చెక్కులను దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. దౌల్తాబాద్ లో జరిగిన కార్యక్రమంలో 8మంది లబ్దిదారులకు చెక్కులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద,మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంల మండల అధ్యక్షుడు పడాల రాములు, ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు,



సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస రావు,మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్, మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్, యేసు, గొల్ల ఎల్లయ్య, మల్లయ్య, శ్రీనివాస్ గౌడ్, ఇమ్రాన్, రామస్వామి, ఎర్ర రాంబాబు తదితరులున్నారు.

# ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు పురస్కారం

**జగదేవపూర్: ఆగష్టు 15(ప్రజాజ్యోతి)** కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జరిగిన పదో తరగతి ఫలితాల్లో మన గ్రామ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు మండలంలో మొదటి రెండు స్థానాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కామొల్ల శరణ్యకు రూ. 10 వేలు రూపాయలు ,సూర్ణ రమ్య కి 5 వేల రూపాయలు ప్రోత్సాహకంగా బి ఆర్ ఎస్ నాయకులు బుచ్చన్న గారి శ్రీకాంత్ రెడ్డి ఇవ్వడం సంవత్సరం మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందజేస్తానని తెలపడం జరిగింది.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు దుర్గా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రం,బిజెపి బూత్ అధ్యక్షులు యాదగిరి , మాజీ విద్యాకమిటీ చైర్మన్ మల్లేశం, రిటైర్డ్ ఉపాధ్యాయులు బాలమల్లయ్య,గణేష్ యూత్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, వి.హెచ్.పి అధ్యక్షులు రాజు గౌడ్, యువసేన యూత్ అధ్యక్షులు సంతోష్ కుమార్ ,బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ ,మాజీ వార్డ్ మెంబెర్ నవీన్ ,యువజన నాయకులు సలీంగారు, ఎస్.రమేష్ మరియు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎస్ఐ

**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 15 :** మండలంలోని బేగంపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా శుక్రవారం రోజున ఎస్ఐ బి.సౌజన్య హాజరైనారు. గతంలో పాఠశాలను సందర్శించినపుడు ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేయడం జరిగింది. ఈ




సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడాలలో కూడా విద్యార్థులు రాణించాలని అన్నారు. సెల్ ఫోన్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని, మోసపూరిత లింకులు, ఆన్లైన్ లో ఆడే ఆటల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది,గ్రామస్థులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై మహేష్



**సిర్గాపూర్ ఆగస్టు 15(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ మహనీయుల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించి. పోలీస్ సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు గౌరవ వందనం చేశారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన అంబేద్కర్ సంఘాలు.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మన్సాన్పల్లి, సైదాపూర్ మల్లేపల్లి, గొల్లపల్లి, తెర్పొల్, అనంతసాగర్, మల్కాపూర్ గ్రామాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మన్సన్ పల్లి గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హెచ్. శేఖర్ మాట్లాడుతూ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సాధించేందుకు చాలామంది స్వాతంత్ర సమరయోధులు చేసిన పోరాటాలు, త్యాగాల కృషి ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. ఇందులో కీలకపాత్ర భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ది అన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస అవార్డు

జూనియర్ అసిస్టెంట్ హఫీజ



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఆగస్టు 15** వెల్దుర్తి తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న హఫీజ సేవలకు తెలంగాణ ప్రభుత్వం నుండి గుర్తింపు లభించింది. మెదక్ జిల్లా కలెక్టరేట్ పేరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జూనియర్ అసిస్టెంట్ హఫీజ కు ఉత్తమ పురస్కారం లభించింది. ఇందులో భాగంగా ఇంచార్జ్ మంత్రి వివేక్, కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సమక్షంలో ప్రశంసాపత్రం అవార్డు అందజేశారు

## చెరువును తలపిస్తున్న కడ్పల్ పాఠశాల ఆవరణ



**సిర్గాపూర్ ఆగస్టు 15(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా** సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ పాఠశాల ఆవరణ చెరువును తలపిస్తుంది. నిన్న మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తుండడంతో స్థానిక పరిసర ప్రాంతాల నుంచి వరద నీరు పాఠశాల ఆవరణలోకి చేరి, పాఠశాల ప్రాంగణం లోతట్టు ప్రదేశంలో ఉండడంతో రోడ్డుపై ప్రవహించే నీరంతా పాఠశాల ప్రవహించకనే ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు తెలిపారు. పడితే విద్యార్థులకు నడవటానికి చాలా స్థానికులు వాపోయారు.

# మేడ్చల్ లో ఆగస్టు 20 నుండి 22 వరకు జరగబోయే సీపీఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చెయ్యండి

కె.నర్సిములు డివిజన్ కార్యదర్శి

**జాహీరాబాద్,ఆగష్టు 15(ప్రజా జ్యోతి న్యూస్ )** సీపీఐ పార్టీ కార్యాలయం నందు శుక్రవారం రోజు సీపీఐ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ గోడ పత్రిక ను సీపీఐ నాయకులు ఆవిష్క రించాడాం జరిగింది. అనంతరం. సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అనునిత్యం పోరాడుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వలన దేశంలో రాష్టంలో పేదరికం పెరిగి పోయిందని గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయని ప్రభుత్వాలు హామీలు ఇస్తేనే సరిపోదని వాటిని అమలు చెయ్యడం గోపాతనమని ఆయన అన్నారు. దేశంలో మోడీ పాలనతో ప్రజలు మోయలేని భారాలు మోస్తున్నారని కార్పొరేట్ వెవస్తాకు రెడ్ కార్పెట్ పరిచి బైటీ దేశాల నుండి వివిధ రకాల వస్తువులను భరత దేశాములో దిగుమతి చేసుకుంటూ వారికి వతస్తు పలుకుతున్నారని ఆయన అన్నారు. దానిని సాకు చూసుకుని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రాంప్ విర్రావీగి భారత్ పై యాభై శాతం సుంకలను విధించారని దానిని మోడీ ప్రభుత్వం చూస్తూ కూర్చిందె తప్ప మరి ఏమి చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర%శీ%లో ప్రభుత్వం ఎన్నికల ముందు హామీల మీద హామీలు అంతులేని హామీలు కురిపించారు. మరి ఏమైందో అమలు చెయ్యడానికి హామీలు అడ్డగోలుగా హామీలు ఇచ్చారు మరి రాష్ట్ర%శీ% లో బడ్జట్ ఉందా లేదా అని ఆలోచించ కుండ హామీల మీద హామీలు ఇచ్చి ఎన్నికలో గెలిచిన తరువాత హామీలు అమలు చేయడానికి బడ్జట్ లేదంటున్నారు. ఇది ప్రజలను మోసం చెయ్యడం కదా ఒంటరి మహిళలకు ప్రతినెలా రెండు వేలు ఏమైంది వృదులకు పెంచే పింఛన్ ఎక్కడ విడో పింఛన్ లు ఎక్కడ.యువతకు ఉపాధి ఎక్కడ అని ఆయన అన్నారు. పేద లకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. ఇండ్లు ఉన్నవారికి ఇంటి తాళాలు ఇచ్చారు. మరి అన్నివిధాలుగా మీరే సర్టిఫికెట్ లు ఇచ్చారు. మరి వారికి ఎందుకు తాళాలు ఇవ్వలేదు. అంటే టి ఆర్ ఎస్



ప్రభుత్వం వున్నప్పుడు వారి కార్యకర్తలకు వారు ఇచ్చారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినక వారి కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారు ఇది ఎక్కడి న్యాయం అని ఆయన అన్నారు. ఇంద్రమ్మ ఇండ్లకు ఖాళీప్లాట్ లు ఉన్నవారికి హౌసింగ్ అధికారులచే ముగ్గులు వేసి లోన్లు ఇస్తము అన్నారు మరి కాంగ్రెస్ వార్డ్ సెలక్షన్ కమిటీలు లెంటాల్ లె వల్ మరి బేసిమిట్ లె వల్ లో ఉన్న గోడలను డిస్మెంటల్ చే ఇంచి వాటికి హౌసింగ్ అధికారులు మరియూ వార్డు సెలక్షన్ కమిటీలు కలసి ఇంద్రమ్మ లోన్ లను తపుత్రోవ పాటీస్తున్నారు. ఒకసారి లిస్టులో హారవుల జాబితా విడుదల చేశారు వార్డు సెలక్షన్ ద్వారా మరి తర్వాత మంజూరు ఆయన వారి పేర్లు మరొక లిస్టు తీస్కోచి అందులో మీ పేర్లు లేవు అని హారవుల పేర్లు ను తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. మేము సీపీఐ పార్టీగా చెప్పుచున్నాం హౌసింగ్ అధికారులు మరియూ వర్డ్ సెలక్షన్ కమిటీలు చేసిన తప్పులను ప్రూ చేస్తాం మదగ్గర ఆధారాలు ఉన్నాయి. వీటిపై జిల్లా కలెక్టర్ కి ఆధారాలతో సహా పిర్యాదు చేసి రి ఇన్క్ వరి పెట్టి వాటిపై విచారణ జరిగే వరకు ఊరుకోమని ఆయన అన్నారు. జరగబోయే సీపీఐ రాష్ట్ర మహాసభలో భవిషత్ కార్యచరణ రొపొందించు కుంటామని ప్రజాల పక్షణ పోరాడుతామని ఆయన అన్నారు. మేడ్చల్ లో జరగబోయే సీపీఐ రాష్ట్ర నాలుగ్గో వ మహా సభలను జయప్రదం చెయ్యాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# కౌడిపల్లి లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 15ం** మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు అన్ని గ్రామాల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఎంపీడీఓ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు బ్యాంక్ వద్ద మేనేజర్ పవన్ కుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం లలితాదేవి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి, సమీకృత బాలికల వసతి గృహం వద్ద వార్డెన్ పద్మజ, ప్రభుత్వ



ఆసుపత్రి వద్ద సూపరిండెంట్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కృష్ణ , అగ్రికల్చర్ కార్యాలయం వద్ద ఏ డి ఏ పుణ్యవతి, పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద డి ఈ ఈ అమరేశ్వర్, ఐకెపి కార్యాలయం వద్ద మండల సమైక్య అధ్యక్షురాలు పుణ్యమ్మ, పశు వైద్య కార్యాలయం వద్ద డాక్టర్ ఫర్వీన్ ఫాతిమా, ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఎంఈఓ బాలరాజు , ఆదర్శ వసతి గృహం వద్ద, ఎస్టీ వసతి గృహం వద్ద వార్డెన్ జయరాజ్, డిసిఎంఎస్ ట్రేడర్స్ వద్ద ప్రొప్రైటర్ జై గోపాల్ గౌడ్, మండల పరిధి అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయ వద్ద పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాలవద్ద అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు అనంతరం ఆయా పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలలో ఆకట్టుకున్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, ఆర్ ఐ శ్రీహరి, ఏపీఎం సంగీత, వెటర్నరీ జూనియర్ అసిస్టెంట్ చెన్నయ్య, మాజీ ఎంపీపీ రాజు నాయక్ , బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సారా రామ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గ గౌడ్, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కౌడ శ్రీనివాస్ గుప్త , మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరు శాఖయ్య, గ్రామ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు చిలుముల చిన్నం రెడ్డి , అమర్ సింగ్, పాషా, పోచయ్య, సయ్యద్ పాషా , కౌడిపల్లి హై స్కూల్ మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జగన్, అధికారులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు

## సెట్విన్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన

తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి



**హైదరాబాద్ ఆగస్టు 15 :** హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ... స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ.. వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ ... దేశ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ ప్రజలందరికీ శుభా కాంక్షలు తెలిపారు. అనేక మంది త్యాగధనుల ఫలమే నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుక జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎండి. వేణుగోపాల్ రావు, సెట్విన్ కార్పొరేషన్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి దామోదర్



**అందోలు, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన అమరవీరులను, ఉద్యమకారుల పోరాటాలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. నాయకుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని, ప్రజలంతా దేశ సేవలో ముందుండాలని సూచించారు.

## జాతీయ జెండాకు అవమానం

**చిన్నశంకరంపేట:-**



జాతీయ జెండాకు అవమానం జరిగిన సంఘటన చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ కేంద్ర ప్రాథమికోనంత పాఠశాలలో జరిగింది ఉదయం 10 గంటలకు పాఠశాలలో జాతీయ పతాకం ప్రధాన ఉపాధ్యాయుడు ఆవిష్కరిస్తున్న గ్రామంలో జాతీయ జెండా పైకి వెళ్ళిన తరువాత అక్కడ ఏర్పాటు సరైన విధంగా చేయకపోవడం వల్ల జెండా కింద పడిపోయింది అక్కడే ఉన్న సిబ్బంది ఉటావుటిన జెండా పైపు కిందికి దించి మళ్లీ సరిచేసి పతాకావిష్కరణ చేశారు ఈ హఠాత్తు పరిమాణం వల్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మెదక్‌లో ఎగిరిన మువ్వన్నెల జండా

ఘనంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జి. వివేక్ వెంకటస్వామి
పోలీసుల గౌరవ వందనం స్వీకరణ
ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమగ్ర సమాచారాన్ని వివరించిన మంత్రివర్యులు.
అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివిధ స్టాల్స్ ఏర్పాటు
ఉత్తమ సేవలందించిన అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత




**మెదక్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 15:** తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి . ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్లు ముఖ్యమంత్రి . ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారని తెలిపారు. 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి డిఆర్ఓ భుజంగరావు, వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజా ప్రతినిధులకు, పురప్రముఖులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, పాత్రికేయులకు హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఎందరో మహనీయుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి అధ్వర్యములో రూపొందించ బడిన రాజ్యాంగం మన దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా చేసింది. మన ఆకాంక్షలను అర్థం చేసుకొని, మన సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య భారతదేశాన్ని రూపొందించు కున్నాం. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగ ధనులందరికి ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నాను.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన తెలంగాణ వీరులకు జేజేలు పలుకుతు, ఈ పోరాటంలో తమ ప్రాణాలు త్యాగం చేసిన తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాను. మన మెదక్ జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల సమాచారం ముందు ఉంచారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మహాలక్ష్మి: మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 02 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 83 కోట్ల 50 లక్షల రూపాయల లబ్ది చేకూరింది. విద్యుత్ శాఖ గృహజ్యోతి: మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 27 వేల 393 విద్యుత్ వినియోగదారులకు 200 యునిట్ల లోపు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 65 కోట్ల 03 లక్షల సబ్సిడి అందచేసింది. వ్యవసాయ శాఖ రైతు భరోసా: వానాకాలం 2025 సంవత్సరమునకు గాను మొత్తం 2,62,043 రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. రైతు రుణమాఫీ:మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది. వైద్య మరియు ఆరోగ్య శాఖ ఋఋఋ- జిల్లాలో కొత్త మెడికల్ కాలేజి మరియు నర్సింగ్ కాలేజిలను ప్రారంభించడం జరిగింది. కొత్త మెడికల్ కాలేజ్ బిల్డింగ్ కొరకు 180 కోట్ల రూపాయలు మరియు నర్సింగ్ కాలేజ్ బిల్డింగ్ కొరకు 26 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. పౌర సరఫరా శాఖ: 500 రూపాయలకే వంట గ్యాస్: ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 796 మంది వినియోగదారులకు 4 లక్షల 68 వేల 195 గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 13 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 2 లక్షల 16 వేల 716 కుటుంబాలకు చౌక ధర దుకాణాల ద్వారా జూన్ 2025 నుండి ఇప్పటి వరకు మూడు నెలలకు సరిపడే 13 వేల 923 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా ఒకే సారి పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలో 9964 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది. మరియు కార్డులలో పిల్లలను చేర్పుట తదితర మ్యుటేషన్ల వంటి 34 వేల 730 దరఖాస్తులను విచారణ జరిపి ఆమోదించడం జరిగింది. వీరికి సెప్టెంబర్ 2025 మాసంలో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుంది. యాసంగి 2024-25 సీజన్లో జిల్లాలోని రైతులందరికీ నిర్దేశించిన మద్దతు ధర కల్పించుటకై, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 19 వేల 144 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 80 వేల 873 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఇప్పటివరకు 740 కోట్ల 42 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది. 14,994 మంది రైతుల నుండి 62,747 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం సేకరించటం జరిగింది. వీరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చొప్పున మొత్తం 31 కోట్ల 37 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో త్వరలోనే జమ చేయడం జరుగుతుంది.ప్రభుత్వ జూనియర్ కాలేజీల మరమత్తుల కొరకు 3 కోట్ల 26 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. జిల్లాలో కొత్తగా 200 కోట్ల రూపాయలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగింది. గృహ నిర్మాణ శాఖ ఇందిరమ్మ ఇండ్లు : మెదక్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మొదటి విడతలో 456 కోట్ల 25 లక్షల వ్యయంతో 9 వేల 125 ఇండ్లు మంజూరు కాగా ఇందులో అత్యధికమైన ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలలో కలవు మరియు ఇండ్ల నిర్మాణ ప్రగతిని బట్టి ఇప్పటి వరకు 1302 లబ్దిదారులకు 13 కోట్ల 42 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది. పంచాయతీ రాజ్ శాఖ ఏడుపాయల వనదుర్గ అమ్మవారి పరిసరాల అభివృద్ధి కొరకు 35 కోట్ల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభించడం జరిగింది. మెదక్ చర్చి పరిసరాల అభివృద్ధి కొరకు 29 కోట్ల 18 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగింది. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మహిళా మరియు శిశు సంక్షేమం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసిపాలిటులు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాదించడం జరిగిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను.

## ఎందరో మహానుభావుల త్యాగఫలం ఈ స్వాతంత్రం

తహసిల్దార్ బాల లక్ష్మి



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 15** వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . తహసిల్దార్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తహసిల్దార్ బాల లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బాల లక్ష్మి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం మన స్వాతంత్ర్య దినోత్సవమని, మన భారతదేశానికి స్వాతంత్ర్య కోసం పోరాడి ప్రాణాల సైతం తృణప్రాయం గా అర్పించిన ప్రతీ ఒక్క మహనీయులు ను స్మరించుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, అన్ని పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కు ప్రశంసా పత్రం



**అందోలు, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జోగిపేట కు చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ జిల్లా ఎస్పీ, కలెక్టర్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. బండిమీది శ్రీనివాస్ కానిస్టేబుల్ గా ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పి, కలెక్టర్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం గర్వంగా ఉందని, తన నిస్వార్థ సేవకు గుర్తింపే ఈ అవార్డు అని, ఈ ప్రశంసతో మరింత ఉత్సాహంగా తన విధులను నిర్వర్తిస్తానని తెలిపారు.

## యూరియా కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్



**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఆగస్టు 15** మాసాయిపేట మండలంలో ని రైతు సేవ కేంద్రం ను శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్ సందర్శించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని ,యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఆందోళనకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. మండలంలో ఉన్న రైతులకి యూరియా ఇతర ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ , రామయంపేట్ ఏడిఏ ఇంచార్జ్ రాజ్ నారాయణ , ఏవోటెక్ యాదగిరి, ఏ ఈ ఓ రజిత, ఆగ్రోస్ మహేష్ రైతులు నాగరాజు, స్వామి, రాములు, మల్లేష్, సిద్ధిరాములు, సర్పంలు ,తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని వీధి రౌడీలా ప్రవర్తించిన

**లి బీఆర్ఎస్ పార్టీ నాయకుల పైన చట్టరీత్యా చర్య తీసుకోవాలి**



జహీరాబాద్,ఆగస్టు15( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గం కేంద్రంలో సెట్విన్ కార్యాలయం లో ప్రభుత్వ పరమైన కార్యక్రమం నిర్వ హిస్తుండగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంత మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో తమకు విలువ నివ్వడం లేదని కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫోటో ఉన్న ఫ్లెక్సీ ని చింపి వేసి నారు. వాస్తవానికి వారికి ఏదైనా అసౌకర్యం అనిపిస్తే వారి పరువుకు భంగం కనిపిస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి గానీ తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించి ప్రశాంత వాతావరణంలో ఉన్న రాష్ట్రాన్ని కావాలని రాజకీయ పార్టీ గొడవలను సృష్టించాలని చూస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకుల ముసుగులో ఉన్న గుండాలు వీరు చేసిన ఆగడాల వీడియో క్లిప్పులను జహీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఇవ్వడం జరిగినది. వెంటనే వీరిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉగ్గెల్లి రాములు యాదవ్ జహీరాబాద్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజామియా జహీరాబాద్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మొహమ్మద్ జాంగిర్ రాజశేఖర్ మోతి రామ్ రాథోడ్ పి.రాములు నేత మహమ్మద్ యూనుస్ జహీరాబాద్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ మోయిజొద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఇనాయత్ అల్లి మహమ్మద్ అక్బర్ మొహమ్మద్ అబ్దుల్ ఖదీర్ మహమ్మద్ గౌస్ కాశీనాథ్ సురేష్ స్వామి నసురుల్లా ఖాన్ మొహమ్మద్ జమీల్ కురేషి మహమ్మద్ ఖదీర్ ఖురేషి ఇస్మాయిల్ నైస్ టైలర్ సీనియర్ నాయకులు పద్మారావు మొహమ్మద్ ఇస్మాయిల్ పటేల్ మొహమ్మద్ మసీదున్ పేర్ల నాగేష్ వినతి పత్రం ఇచ్చి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఘనంగానిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ 79 వ వేడుకలు..



**కల్హే ర్. 15. ఆగస్టు ప్రజా జ్యోతి...**సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఊరువాడ పల్లె చిన్న పెద్ద యువతి యువకులు వక్తలు రాజకీయ నాయకులు కలిసికట్టుగా 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా తమ తమ పరిసరాల ప్రాంతాలలో జాతీయ జెండాను ఎగురవేసి. జాతీయ గీతాలాపనతో హర్ష ఉల్లాసములతో స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. కల్హే ర్. తాసిల్దార్ కార్యాలయంలో కే శివ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి పోలీసుల ద్వారా జాతీయ పతాకానికి జెండా వందనాన్ని సమర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో రమేష్ బాబు మరియు సిబ్బంది కలిసి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.. మండల కేంద్రంలోని సమీకృత ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ జేబా. డాక్టర్ అనిల్ కుమార్ మరియు సిబ్బంది స్వాతంత్ర దినోత్సవ ని పురస్కరుచుకొని జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది.. జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల.. పశు వైద్యశాల ప్రాంగణంలో. అంగన్వాడీ కేంద్రాలలో గ్రామపంచాయతీ ఆవరణలో. ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో.. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆనాటి స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న యోధులను గురించి దేశానికి తమ ప్రాణాలను అర్పించి స్వాతంత్రం అందించిన మహనీయులను నెమరు వేసుకుంటూ వారికి జై హింద్ జై హింద్ జై జవాన్ జై కిసాన్ నినాదాలతో వారి సేవలను గుర్తు చేసుకున్నారు నేటి యువత దేశానికి రక్షణగా అత్యుత్తమ పరిజ్ఞానంతో దేశాన్ని ఉన్నత స్థానంలో వారికి తీసుకెళ్లడానికి దిశ దశ మార్గం సత్ప్రవర్తన ఏకత్వంలో భిన్నత్వం డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ యొక్క రాజ్యాంగాన్ని అనుసరించి దేశాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలని కంకణ బదులై పనిచేయాలని కోరుకుంటున్నారు.

# స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య**

**సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.**

**కలెక్టరేట్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్.**



**సంగారెడ్డి, ఆగస్టు 15 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**-స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్లో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి లతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లోని ఉద్యోగులను నిర్దేశించి కలెక్టర్ మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అంకితభావాన్ని ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఉద్యోగి పని చేయాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తదితర కార్యక్రమాల విజయవంతం అధికారులు సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలి అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో జిల్లాలో మెరుగైన ఫలితాల సాధన కోసం అధికారులు సిబ్బంది పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల ప్రాణ త్యాగమే స్వాతంత్ర వేడుకలు

**జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**



**మెదక్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 15:** స్థానిక జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాల నడుమ జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రావడానికి కారణం ఎందరో మహనీయుల ప్రాణత్యాగమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు సిబ్బంది దేశానికే గర్వకారణంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న సందర్భాన్ని గుర్తుచేశారు. సిబ్బంది అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సిబ్బందికి మిఠాయిలు పంచి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డియస్పి రంగా నాయక్ మరియు ఎస్పి ఇన్స్పెక్టర్ ఎస్ సందీప్ రెడ్డి, రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి మరియు డీసీఆర్బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ మరియు ఆర్ఐ రామ కృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న మల్లి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ**



**జహీరాబాద్,ఆగస్టు 15( ప్రజా జ్యోతి న్యూస్ )**79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం అంగన్వాడి ఉర్దూ మీడియం తెలుగు మీడియం పాఠశా లలలో జెండా ఆవిష్కరణ. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పిస్తున్నాం అని తెలిపారు. భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం,ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలకు ప్రతీక అని ఎందరో యోధులు వారి ప్రాణాలను పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ,ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి మల్లేష్ మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి మాజీ వార్డ్ సభ్యులు సిద్దా రెడ్డి విట్టల్ దయానంద్ షన్ను బేగం ముజామిల్ యువ నాయకులు అఖిల్ మియా మహేష్ సునీల్ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**సంగారెడ్డి , ఆగస్టు 15 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్ర వారం నిర్వహించిన వేడుకలు, దేశభక్తి ఉత్సాహంతో, వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను ప్రజలకు చదివి వినిపించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా పంచాయతీ రాజ్, విద్యా శాఖ, వ్యవసాయ శాఖ , , ఆరోగ్య సంబంధిత పథకాలు, పోలీస్ శాఖ, మున్సిపల్, రెవిన్యూ శాఖల శకటాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేశారు. పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ, మిషన్ భగీరథ, మెప్మా, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను మంత్రి , టీ జి ఐ ఐ సి చైర్మెన్,జిల్లా కలెక్టర్ , సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ సంచార విజ్ఞాన ప్రయోగశాల వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే హెూమ్ అఫైర్స్ విభాగం మొబైల్ ఫోరెన్సిక్స్ వ్యాన్, క్లూస్ టీమ్ వాహనాన్ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రి

## శ్రీ సాయి చైతన్య స్కూల్ లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** పెద్ద శంకరంపేట్ కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య స్కూల్లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సాయి చైతన్య కరస్పాండెంట్ విగ్రం గంగాధర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ గీతాన్ని ఆలపించి జాతీయ జెండాను ఎగరవేశారు.. కార్యక్రమంలో విగ్రం గంగాధర్ గౌడ్ విగ్రం భువనేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగరవేసి స్వతంత్రం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించి భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన వీరులకు నివాళులర్పిస్తున్నామని అన్నారు. 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్ వారి వద్ద నుండి ఎంతోమందివీరులు స్వతంత్రం కోసం ప్రాణ త్యాగా లకు కూడా వెనుకంజ వేయకుండా ఎంతోమంది యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి భారతదేశానికి స్వతంత్రాన్ని తెచ్చి పెట్టారని గుర్తు చేశారు. దేశానికి స్వతంత్రం రావడానికి కారణం ఎందరో



మహనీయులు ప్రాణ త్యాగాలు అని అన్నారు. అనంతరం ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు గొల్లభామ వేషాల ప్రదర్శన ఆటలు పాటలు సంస్కృతిక నృత్యాలతో అలరించారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉన్ని కిషన్ ,రసజ్ఞ ,ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## కొల్చారం యువకుల ఆధ్యాత్మిక తీర్థయాత్ర

కొల్చారం( ప్రజాజ్యోతి) ఆగస్ట్ 15 ఆధ్యాత్మిక చింతనే లక్ష్యం తో మండల కేంద్రమైన కొల్చారం గ్రామ యువకులు పెద్దలు ప్రతి సంవత్సరం జనవరి 26 మరియు ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసి ఒకరోజు తీర్థయాత్రలకు వెళ్తుంటారు. ఇలా ప్రతి ఏటా ఆలయాల దర్శనం యాత్ర కొనసాగిస్తున్నారు.అందులో భాగంగా శుక్రవారం నాడు టూరిస్ట్ బస్సు లో తీర్థయాత్రకు బయలుదేరారు. యువ నాయకుడు అందరితో కలుపుగోలుగా ఉండే మృదు స్వభావి రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి భక్తుడు , జూలకంటి సంగమేశ్వర్ (కండక్టర్) ఆధ్వర్యంలో సుమారు 25 మంది వేములవాడ, కొండగట్టు, ధర్మపురి క్షేత్రాలను సందర్శించేందుకు తరలి వెళ్లారు. ప్రతి సంవత్సరం రెండుసార్లు జాతీయ జెండా ఎగురవేసి దైవదర్శనాల యాత్రలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తుందని ఆయన తెలిపారు. యాత్రకు తరలి వెళ్ళిన వారిలో పట్లూరి నర్సింలు, సారా సుదర్శన్, నింగోల చెన్నయ్య, చిన్న



రాములు, శివకుమార్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, శ్రీధర్ గౌడ్, రాజేందర్ గౌడ్, కిరణ్ గౌడ్, పాంద్ర శ్రీనివాస్, వీ రాజు, సిహెచ్ యాదగిరి, చింతల యాదగిరి, నాగరాజ్, భాస్కర్, సిద్దిరాములు,సంతోష్, వై యాదగిరి,రమేష్, కుమ్మరి నాగరాజు తదితర భక్త బృందం భారీగా తరలి వెళ్లారు.

## ఉత్తమ అధికారిగా ఖేడ్ వ్యవసాయ శాఖ అధికారి ఏ నూతన్ కుమార్ కు ప్రశంస పత్రం.



**కల్హే ర్ 15. ఆగస్టు ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ యోజకవర్గానికి చెందిన వ్యవసాయ డివిజనల్ అధికారి నూతన్ కుమార్ కి స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని సంగారెడ్డి పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఉత్తమ అధికారిగా ఖేడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు నూతన్ కుమార్కు మంత్రి దామోదర రాజనర్సింహ ప్రశంసా పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రావీణ్య, టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా అధికారులు పాల్గొన్నారుద

## ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతులమీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం అందుకున్న

**కల్హే ర్ ఎంపీడీవో రమేష్ బాబు..**



**కల్హే ర్. 15. ఆగస్టు టప్రజా జ్యోతిఊ.** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కల్హే ర్ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న రమేష్ బాబుకు సంగారెడ్డి జిల్లాలోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ ఎంపీడీవో అధికారిగా మంత్రి దామోదర రాజనర్సింహ ప్రశంస పత్రాన్ని అందించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్. పి.ప్రావిణ్య . అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా అధికారులు ఉన్నత అధికారులు ప్రజా ప్రతినిధులు ఆహ్వానితులు తదితరులు ఉన్నారు

## మెతుకుసీమ ముద్దుబిడ్డ... శివదయాల్ కు అవార్డుల పంట...

**79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా.... ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న... ప్రముఖ గైనకాలజిస్ట్ డా. యం. శివదయాల్**



**మెదక్ (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ ఆసుపత్రుల జిల్లా సమన్వయ కర్త.. ప్రముఖ గైనకాలజిస్ట్... మెతుకుసీమ ముద్దుబిడ్డ డా. యం. శివదయాల్ చారి 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెదక్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, పరిశ్రమలు, గనులు, భూగర్భ మరియు ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు డా. జి. వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రాని అందుకున్నారు. 26 సం?లుగా సేవలందిస్తున్న డా. యం. శివదయాల్ కు ఉత్తమ ప్రశంసాపత్రం రావడం ఇది 5వ సారి. కాగా డా. శివదయాల్ కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెద్ద శంకరంపేట లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు....

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ

పెద్ద శంకరంపేట్ కేంద్రం గ్రామాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్ గ్రామపంచాయతీ ఈవో వెంకట్ రాములు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షాకిర్ అలీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉదయం నుండి పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రవీణ్ రెడ్డి ఎంఈఓ ఆఫీస్ లో వెంకటేశం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బాలుర ఉన్నత పాఠశాల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాలయాల్లో మహాత్మా గాంధీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జెండాను ఎగరవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాయిని మధుసూదన్ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి బిజెపి కార్యాలయంలో పార్టీ కార్యాలయంలో శ్రావణ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగరవేసి స్వతంత్రం కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించి భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన వీరులకు నివాళులర్పిస్తున్నామని అన్నారు. 200 సంవత్సరాలు పరిపాలించిన



బ్రిటిష్ వారి వద్ద నుండి ఎంతోమందివీరులు స్వతంత్రం కోసం ప్రాణ త్యాగా లకు కూడా వెనుకంజ వేయకుండా ఎంతోమంది యోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి భారతదేశానికి స్వతంత్రాన్ని తెచ్చి పెట్టారని గుర్తు చేశారు. దేశానికి స్వతంత్రం రావడానికి కారణం ఎందరో మహనీయులు ప్రాణ త్యాగాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఆర్ఎన్ సంతోష్ కుమార్, అలుగుల సత్యనారాయణ, సురేందర్ రెడ్డి పున్నయ్య, గాండ్ల సంగమేష్, విట్టల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# సొంత నిధులతో ఇంద్రేశం రహదారి మరమ్మతులు

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
-త్వరలో 80 లక్షల రూపాయలతో పూర్తిస్థాయి మరమ్మతులు
-రహదారి విస్తరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పటాన్ చెరు మండల పరిధిలోని ఓ ఆర్ ఆర్ జంక్షన్ నుండి ఇంద్రేశం మీదుగా బేగంపేట వరకు గల రహదారిని 30 లక్షల రూపాయల సొంత నిధులతో మరమ్మతులు చేపడుతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇంద్రేశం పరిధిలో చేపడుతున్న రహదారి మరమ్మతు పనులను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రేశం, బచ్చుగూడ, పోచారం, రామేశ్వరంబండ, పెద్దకంజర్ల, ఐనోలు, చిన్న కంజర్ల గ్రామాల పరిధిలో గృహనిర్మాణ రంగం శరవేగంగా అభివృద్ధి చెందడం మూలంగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ పెరిగిందని తెలిపారు. నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణాలు సాగిస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రహదారి విస్తరణ కోసం 22 కోట్ల రూపాయలు మంజూరు కాగా సాంకేతిక కారణాల మూలంగా నిధులు రద్దు అయ్యాయని తెలిపారు. తిరిగి రహదారి విస్తరణ కోసం ప్రస్తుత ప్రభుత్వానికి పూర్తిస్థాయి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. తాత్కాలిక మరమ్మతుల కోసం రెండు నెలల క్రితం 20 లక్షల రూపాయల సొంత నిధులతో గుంతలు పూడ్చడంతో పాటు ప్యాచ్



వర్క్ చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల మూలంగా రహదారి అస్తవ్యస్తంగా తయారైందని పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవద్దన్న సంకల్పంతో తిరిగి 30 లక్షల రూపాయల సొంత నిధులతో ఇంద్రేశం నుండి ఐనోలు మీదుగా బేగంపేట వరకు రహదారి మరమ్మతుల పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పూర్తి స్థాయి మరమ్మతుల కోసం ప్రభుత్వం 80 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. మరమ్మత్తులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ రవీందర్, ఏఈ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, బండి శంకర్, ట్రాఫిక్ ఎస్ఐ సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యరహిత పటాన్‌చెరుకై 2కె రన్

-ఎమ్మెల్యే జిఎంఆర్, మాదిరి పృథ్వీరాజ్
చేతులమీదుగా జెండా ఊపి ప్రారంభం




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పటాన్‌చెరు పట్టణంలో కాలుష్య నిర్మూలన, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు "2కె రన్ %-% పొల్యూషన్ ఫ్రీ పటాన్‌చెరు" శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. ఈ రన్‌ను పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మాదిరి పృథ్వీరాజ్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక యువత, మహిళలు, విద్యార్థులు, సీనియర్ పౌరులు, ప్రభుత్వ ఉద్యోగులు, పరిశ్రమల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పటాన్‌చెరు, బీరంగూడ, రుద్రారం, ముత్తంగి, వివిధ ఫ్యాక్టరీ ప్రాంతాల నుండి వచ్చిన వందలాది మంది పాల్గొన్నారు. పర్యావరణహిత నినాదాలతో చిన్నారులు పాల్గొనడం కార్యక్రమానికి ఆకర్షణగా నిలిచింది ఈ సందర్భంగా మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ "మన ప్రాంతంలో పెరుగుతున్న పారిశ్రామిక, వాహన కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ రన్ ఉద్దేశ్యం అని తెలిపారు. వృక్షారోపణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, శుభ్రత పాటించడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. కాలుష్యరహిత పటాన్‌చెరుకై ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలి" అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుడెం మధుసూదన్ రెడ్డి, అశోక్, పోచారం కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రవాహ ఉధృతి వలన పరిసర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

ఏడుపాయల అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాల పరిశీలన
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**పాపన్నపేట (ప్రజాజ్యోతి )** భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు శుక్రవారం పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడం వల్ల వరద ప్రవాహ ఉధృతితో ఏడుపాయల అమ్మవారి ఆలయం వద్దకు నీరు అధిక మొత్తంలో చేరిందని ఆలయం మూసివేయడం జరిగిందని పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రవాహ ఉధృతి బాగా ఉందని ప్రజల ఎవరిని అటువైపు వెళ్ళనీయకూడదని భద్రతపై దృష్టి సారించాలని పోలీస్ యంత్రాంగానికి సూచించడం జరిగింది అన్నారు.. వాతావరణ ప్రతికూల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని ప్రస్తుత వాతావరణం నిర్మానుష్యంగా ఉందని ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందన్నారు.

# స్థానిక ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కీ బిగ్ షాక్.



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ

స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ కు షాక్ తగిలింది.. మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి అవుసుల భవాని రాజీనామా చేసింది.. శుక్రవారం పెద్ద శంకరంపేట లో ఉన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించింది.. సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైనప్పటి నుంచి పార్టీ సరియైన గుర్తింపు ఇవ్వడం లేదని పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకపోవడం వివక్ష కాదా అని ప్రశ్నించారు..ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గెలుపు కోసం ఒక మహిళగా ప్రతి ఇంటికీ వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అడిగానని ఆ సందర్భంలో ఎంతోమంది పెద మహిళలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చాను కాని కనీసం ఇందిరమ్మ కమిటీలో కూడా శంకరంపేట మండలంలో నా పేరు లేకపోవడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ఏ విధమైన వివక్ష ఉందో నాయకులు నా రాజీనామాతో ఇప్పుడైనా గుర్తించాలని అన్నారు.. బీసీ మహిళనైన నేను జిల్లా అధ్యక్ష పదవిలో ఉండి కార్యకర్తలకు ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నానని ఆత్మాభిమానం చంపుకొని పార్టీలో ఉండలేనని తన రాజీనామాను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత కు తమ రాజీనామా పత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా పంపుతున్నట్లు తెలిపారు....

# పటాన్ చెరు లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**-అందరి సహకారంతో అభివృద్ధిలో అగ్రగామిగా పటాన్ చెరు**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వ సహకారం, ప్రజల తోడ్పాటుతో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, ఎంపీడీవో, ఎమ్మార్వో, మార్కెట్ కమిటీ, వివిధ సంక్షేమ సంఘాల కార్యాలయాలతో పాటు, మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ..దమినీ ఇండియా గా పేరు పొందిన పటాన్ చెరు లో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించేలా పటాన్ చెరు లో ప్రాథమిక పాఠశాల నుండి పీజీ కళాశాల వరకు ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం నుండి పాలిటెక్నిక్ కళాశాల సైతం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలకు వైద్యం భారం



కాకూడదన్న సమన్నత లక్ష్యంతో గత రెండు సంవత్సరాల క్రితం పటాన్ చెరు పట్టణంలో శంకుస్థాపన చేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయని.. అతి త్వరలో ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిఎస్పి ప్రభాకర్, తహశీల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, ఎంఈఓ నాగేశ్వర నాయక్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మాజీ జెడ్పిటిసి జైపాల్, గూడెం మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మంచితనాన్ని చాటుకున్న మండల యువనాయకుడు చెన్నయ్య గారి చక్రపాణి

**ప్రజా జ్యోతి రేగోడ్: (ఆగస్టు 15) మండలంలో 79వ** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల కోరిక మేరకు, మండలం లోని 5 గ్రామాల (ఎంపీపీ ఎస్ మర్పల్లి, చౌదర్పల్లి, జగిర్యాల, పోచారం, తిమ్మాపూర్) పాఠశాలల విద్యార్థులకు టై, బెల్ట్ లు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చెన్నయ్య గారి చక్రపాణి మర్పల్లి పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు టై, బెల్ట్ లు స్వయంగా పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు చక్రపాణి మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి సేవ చేసే అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఇలా సేవ చేసే అవకాశం ఎప్పుడు వచ్చినా తాను ముందుంటానని చెప్పడం జరిగింది. ఈ సహాయానికి పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి



కార్యక్రమంలో మర్పల్లి పాఠశాల యాజమాన్యం సుప్రియ మేడం, అదిత్య సార్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు-గున్న సంగమేశ్వర్ సేట్ గారు, మాజీ సర్పంచ్ భూమ్ రెడ్డి గారు, బోయిని అంజయ్య, బండి గోపాల్, చాకలి నర్సింలు మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పాఠశాలల్లో లో ఈ కే.వై.సీ. రద్దు చేయాలి

**పేస్ క్యాప్చరింగ్ రద్దు చేయాలి.లి**

**ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి.**



**కల్హే ర్/ నారాయణఖేడ్ 15. ఆగస్టు టప్రజా జ్యోతి..** ఈ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న ఆన్లైన్ వివరాల నమోదు ఈ కేవైసీ అంశాలపై అంగన్వాడి ఉపాధ్యాయుల నెట్వర్క్ వచ్చేట 5 జిఊ ఫోన్లు వెంటనే ఇవ్వాలి ఇచ్చిన తర్వాతనే ఆన్లైన్ వివరాలు సేకరించి విధంగా ఆచరణ యోగం ఉండాలి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీలు ఫేస్ క్యాప్చర్ ని రద్దు చేయాలని ఈ కేవైసీ ని కూడా రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ఈ కేవైసీ నిర్వహించడంతో ఫేస్ క్యాప్చరింగ్ చేయడంతో ఫోన్ లైన్ ఫోన్ ఆన్లైన్ పనిచేయకపోవడంతో వారికి సంబంధించిన ఫేస్ క్యాప్చరింగ్ అప్లోడ్ కాకపోవడంతో బెనిఫిషర్స్ గాని అంగన్వాడీ టీచర్స్ గాని చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు వీటిని ప్రభుత్వం రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో అంగన్వాడీ టీచర్లకి కనీస వేతనాలు 18000 ఇస్తామని హామీ ఇచ్చారు వెంటనే అమలు చేయాలని అన్నారు రిటైర్మెంట్ వారికి డబ్బులు వెంటనే ఇవ్వాలని అన్నారు ఈ కేవైసీ పేరుతో అధికార వేధింపులు ఆపాలన్నారు గ్రౌండ్ లెవెల్ లో ఆన్లైన్ రాకడ పోవడంతో బెనిఫిషర్స్ చాలా ఇబ్బందికరంగా అక్కడున్న సిబ్బందితో గొడవ కూడా దిగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు మాకు వచ్చే బెనిఫిట్ ఇవ్వకుండా సరే కానీ ఇలాంటి ఇబ్బంది మాకు వద్దు అని కూడా అంగన్వాడీ టీచర్లతో బెనిఫిట్స్ కూడా చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు వెంటనే ఈ కేవలం రద్దు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## చరిత్ర మరిచిన తెలంగాణ యోధుడు..

## తుర్రేబాజ్ ఖాన్



**కల్హే ర్. 15. ఆగస్టు టప్రజా జ్యోతి..** ఊ స్వాతంత్ర సమర యుద్ధంలో అసులు బాసిన తెలంగాణ ప్రథమ యోధుడు తుర్రె బాజ్ ఖాన్. 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం దేశమంతటా తిరుగుబాటు బావుటాలు ఆకాశవీధుల్లో రెపరెలాడుతున్న రోజులవి. సిపాయిలపై బ్రిటిష్ తీవ్రమైన సంస్కరణలు, కఠినమైన శిస్తులు, పాలన పట్ల ఉన్న వ్యతిరేకత ఈ తిరుగుబాటుకు పురికొల్పాయి. అను అనువునా రణముల రక్తము ఉడికి ప్రవహిస్తున్న సమయంలో లో హైదరాబాద్ కు చెందిన తుర్రేబాజ్ ఖాన్. నేడు కోఠి దగ్గర తురాప్ బజారు పేరుతో దేశంలో రాష్ట్రంలో పేరు ప్రఖ్యాతమైన దుకాణుల సముదాయంతో విరాజిల్లుతున్న స్థలమే నేటి తురబ్ బజార్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా హైదరాబాద్ నుంచి 1857 తిరుగుబాటుకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ క్రమంలో 1859 జనవరి 24న సంయుక్త జిల్లా అయిన మెదక్ జిల్లా తూప్రాన్ వద్ద దుష్టశక్తులు బ్రిటీష్ బ్రిటీష్ అనుచరులు చాందాసవాదులు తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడైన తురేభాజఖాన్ ను కాల్చి చంపారు. నాటికి నేటికి యువతరం ఇలాంటి మహానుభావులకు మర్చిపోకూడదు దేశం కొరకు తమ ప్రాణాలను బలిదానాలను ఆత్మ సమర్పలాలను సమర్పించిన వారి ఆత్మకు జైహింద్ జైహింద్ జైహింద్

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజా జ్యోతి రేగోడ్ (ఆగస్టు 15)** రేగోడు మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్, మన్నె విజయలక్ష్మి-భాస్కర్ కుమార్తె దంపతు లు అయిన అపర్ణ వేణుగోపాల్ మండల కేంద్రమైన రేగోడులోని ప్రాథమిక పాఠశాలలో 160 మంది విద్యార్థులకు టై బెల్టులను సొంత నిధులతో అందజేయడం జరిగింది. అదే విధంగా రేగోడ్ గ్రామానికి చెందిన ఆవుసలి రమేష్ కుటుంబ సభ్యులు విద్యార్థిని విద్యార్థులకు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్వీట్లు అందజేయడం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మన్నె విజయభాస్కర్ దంపతులకు మరియు వారి కుటుంబీకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ పాఠశాల అభివృద్ధి పట్ల ప్రోత్సాహం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో రేగోడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఆర్పి సిబ్బంది. సంతోష్, ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ అనూష, ఉపాధ్యాయురాలు చంద్రకళ ,స్రవంతి, పూజ, ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు ,గ్రామ యువకులు నర్సింలు ,శ్రీనాథ్, విజయ్, నవీన్ , శివ కుమార్, రమేష్, కృష్ణ, పాల్గొనడం జరిగింది

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**అల్లాదుర్గం ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండలంలోని ఆయా గ్రామాల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రజలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాయతీల వద్ద కార్యదర్శులు జాతీయ జెండా ఎగురవేశారు. సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గంలోని సబ్ కోర్టు వద్ద , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సిరి సౌజన్య, పి ఆర్ డిప్యూటీ ఆఫీసులో డిప్యూటీ ఇంజనీర్ ప్రభాకర్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ మల్లయ్య, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో చంద్రశేఖర్, సిఐ కార్యాలయం లో సిఐ రేణుక రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శంకర్, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ ధనుంజయ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సారిక, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ సత్తయ్య, జెడ్ పి పి హెచ్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రవికుమార్, బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పిచ్చయ్య, ముదిరాజ్ సంఘం వద్ద రాములు ముదిరాజ్, బిజెపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఎస్సీ బాలుర వసతి గృహంలో వార్డెన్ జోషి కిషోర్, కస్తూర్బా వసతి గృహంలో ఎస్ఓ స్రవంతి, తో పాటు కూడలిలో , యువజన సంఘాల వద్ద, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా పంద్రాగస్టు వేడుకలు జరుపుకున్నారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండలంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండాపూర్ లో తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ అశోక్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సత్తయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ అనుదీప్ జాతీయ పథకాన్ని ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై సోమేశ్వరి, సీఐ సుమన్ కుమార్ తో కలిసి జాతీయ పథకాన్ని ఎగరవేశారు . మండల పరిధిలోని తొగరుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్తు ఉన్నంత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఎంఈఓ దశరథ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. పోతురాజుల విన్యాసాలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రభుత్వ పాఠశాలల వద్ద అంగన్వాడి కేంద్రాల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వినయ్ ఆర్ ఐ రాజు, రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీ ఓ శ్రీనివాస్, ఏపీఓ వీరప్ప, మండల సూపరిడెంట్ రత్న వాణి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు కిష్టయ్య, మాజీ వార్డ్ మెంబర్లు సునీల్, బాలరాజ్, ఎర్రోళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.



# ఎందరో అమరుల త్యాగ ఫలం నేటి మన స్వాతంత్ర్యం

-అందోల్ జోగిపేట బిజెపి అధ్యక్షురాలు మహేష్వర్ పావని

**అందోలు, ఆగస్టు15, (ప్రజా జ్యోతి):** భారత స్వాతంత్ర పోరాటంలో ఎందరో అమరులు చేసిన త్యాగాల ఫలితంగానే నేటి మన స్వాతంత్ర్య జీవనం అని అందోల్ జోగిపేట బిజెపి అధ్యక్షురాలు మహేష్వర్ పావని అన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆందోల్ మండలం జోగిపేట మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు మహేష్వర్ పావని జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది దేశ భక్తుల ప్రాణత్యాగం వల్ల ఈరోజు మనకు స్వతంత్రం లభించిందని, ఆగస్టు14, 1947 న చరిత్రలో దేశానికి మాయని గాయం ఏర్పడిందన్నారు. భారతదేశం నుండి పాకిస్తాన్ విడిపోవడం వల్ల ఎంతోమంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని వారందరికీ ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి జరుపుకోవడం భారత దేశాన్ని భిన్నత్వంలో ఏకత్వం గల ప్రత్యేక దేశంగా నిలిపిందని అన్నారు. భారత్ ఇపుడు ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా ఎదిగిందని దీన్ని చూసి మనమందరము గర్వపడాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆందోల్ నియోజకవర్గ కో కన్వీనర్ మహేష్వర్ సుమన్, ఆధ్యాత్మికవేత్త లింగమయ్య, యాదగిరి, అనిల్, బసవ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, భూమయ్య, గడ్డమీది రాజు, రత్నపురి జగన్నాథం, పద్మ జోగినాథ్, శ్రీకాంత్, శివ, నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## మెరిట్ సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికం

ప్రతి ఏటా అందిస్తున్న మెడికల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్

డాక్టర్ సేవలను కొనియాడిన గ్రామస్తులు



**కొల్చారం, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి)** గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం మండలంలో వరిగుంతం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ విద్యార్థులకు మెడికల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్ పారితోషికం అందిస్తున్నారు. దీనిలో భాగంగా వరిగుంతం గ్రామానికి చెందిన వేల్పుగొండ నందిని కొల్చారం మండల్ టాపర్ గా ఎంపికైనందున మొదటి బహుమతి బహుమతి 5000 ఐదు వేల రూపాయలు, రెండవ, మూడవ స్థానంలో ఉన్న విద్యార్థులకు 2500 రెండు వేల ఐదు వందల రూపాయల చొప్పున ప్రోత్సాహకంగా ఇవ్వడం జరిగింది. అలాగే మాజీ జడ్పీటీసీ మేఘ మాల సంతోష్ కూడా టాపర్ కు 5 వేలు, ద్వితీయ, తృతీయ లకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు, వరిగుంతం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై ఏరులై పారుతున్న నీటి ప్రవాహం, స్తంభించిన రాకపోకలు.




**అల్లాదుర్గం ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం వెళ్లే రహదారిపై నీరు ఏరులై పారడంతో వాహన రాకపోకలు అంతరాయం ఏర్పడి పాదా చారులు, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాలతో చేవెళ్లే, అల్లాదుర్గ్, బట్టి కుంట, కోమటికుంట, నుండి వరద ప్రభావం ఎక్కువై వరద నీరు రహదారిపై రాత్రి గురువారం నుండి వరద ఉధృతి ప్రభావం ఉండడంతో వివిధ గ్రామాల ప్రజలు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బట్టి కుంట చెరువు నుండి కాలువ ద్వారా పటేల్ చెరువు లోకి వెళ్లే నీటి ప్రవాహంలో కాలువలు కొన్ని సంవత్సరాలుగా కొన్ని సంవత్సరాలుగా కూడిక తీయకపోవడంతో నీటి ప్రభావం రోడ్లపైకి వచ్చి చేరడంతో వివిధ పనుల నిమిత్తం బ్యాంకు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ప్రజలు, తీవ్ర అవస్థలు పడుతున్నారు, అల్లాదుర్గం కమాన్ నుండి గ్రామంలోకి వెళ్లే రహదారిని మరమ్మత్తులు చేయించాలని వివిధ గ్రామాల ప్రజలు వాహనదారులు కోరుతున్నారు, నీటి ప్రవాహాన్ని పరిశీలించిన తాసిల్దార్, భారీ వర్షాలతో వరద నీరు రోడ్డుపై ప్రవహించడంతో తాసిల్దార్ మల్లయ్య ఎంపీడీవో చంద్రశేఖర్ క్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీటి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రహదారి మరమ్మతు పనులు తొందరగా, జరిగేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు,

# నేటి విద్యార్థిని విద్యార్థులే రేపటి పౌరులు.

**పదిలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు 10,000/- సాయం అందించిన వినోద్ నాయక్.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** గంగారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా శివన్న గూడెం తాజా మాజీ సర్పంచ్ వినోద్ నాయక్ హాజరై అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వినోద్ నాయక్ మాట్లాడుతూ నేటి విద్యార్థిని విద్యార్థులే రేపటి పౌరులు, ఈ ప్రపంచంలో చదువుతో ఏదైనా సాధించవచ్చు, విద్యార్థి దశలోనే విద్యాబుద్ధులు మంచిగా నేర్చుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన ప్రసంగించారు.. అనంతరం గంగారం ప్రభుత్వ పాఠశాలలో 2024 -2025 పదిలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన ఇద్దరు విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000/- చొప్పున ఇద్దరికీ కలిపి 10,000/- విద్యార్థులకు పై చదువులకై



అవసరాల నిత్య అందజేశారు.. ఈ సంవత్సరం కూడా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉత్తినేత సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## కొండాపూర్ పోలీస్ స్టేషన్లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కొండాపూర్ ప్రజా జ్యోతి.** కొండాపూర్ పోలీస్ స్టేషన్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సిఐ సుమన్ కుమార్, ఎస్సై సోమేశ్వరి లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఐ,ఎస్ఐ లు కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి అనంతరం స్టేషన్ సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసారు. ఈ సందర్బంగా సి.ఐ సుమన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సాధించేందుకు చాలామంది స్వాతంత్ర సమరయోధులు చేసిన పోరాటాలు, త్యాగాల కృషి ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక



పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ శ్రేణుల డిమాండ్

**రాయికోడ్ ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** రాయికోడ్ గ్రామానికి సంబంధించిన సమస్యలు, వివిధ కార్యక్రమాలు మరియు గ్రామ విశేషాలు తెలియడం కొరకు గత సంవత్సరం "రాయికోడ్" అనే వాట్సాప్ గ్రూపు పేరుతో ఒక వ్యక్తి క్రియేట్ చేయడం జరిగింది. గ్రామానికి చెందిన వారిని అందులో వివిధ వ్యక్తులకు అడ్మిన్ ఇవ్వడం జరిగింది. వారు వారికి సంబంధించిన వ్యక్తులను యాడ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం గ్రూప్ లో స్వతంత్రం సంబంధించి సంభాషణ జరుగుతున్న సమయంలో ఒక వ్యక్తి పరోక్షంగా ప్రధాని నరేంద్ర మోడీ పై,ప్రత్యక్షంగా బీజేపీ కార్యకర్తలపై ఉద్దేశ పూర్వకంగా మాట్లాడినట్లుగా అసభ్య పదజాలం అనుచిత వ్యాఖ్యలతో మెస్సేజ్ చేశాడు. ఆ వ్యక్తి కి ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా అందుబాటులో లేకపోవడంతో ఈ సంఘటనతో బిజెపి పై మరియు హిందూ మనోభావాలపై చేసినట్లుగా ఉన్నాయని ఆ మెసేజ్



చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మండలాధ్యక్షుడు నాగరాజు, పార్టీ శ్రేణులు సందీప్ గౌడ్ తదితరులు వచ్చి పోలీసులకు పిర్యాదు చేశారు. సానుకూలంగా స్పందించిన ఎస్సై చైతన్య కిరణ్ దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## సిర్గాపూర్ మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సిర్గాపూర్ ఆగస్టు 14(ప్రజాజ్యోతి) :సంగారెడ్డి జిల్లా** సిర్గాపూర్ మండల కేంద్రంతో పాటు, మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమంత్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శారదా దేవి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహేష్, ప్రాథమిక ఆరోగ్య



కేంద్రంలో డా. ప్రతిభ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలలకు చెందిన విద్యార్థులు గ్రామాల్లో ప్రభాత భేరి నిర్వహించి దేశభక్తి స్లోగన్స్ నినాదాలు చేశారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మూడు రంగుల జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.

## సీఎం చేతుల మీదుగా అవార్డు

**వంశీ ని వరించిన ప్రసిడెంట్ మెడల్ అఫ్ గ్యాలెంట్రీ**



**మెదక్ (ప్రజాజ్యోతి )**మెదక్ లో ఏఆర్ హెడ్ క్వాటర్స్ నందు విధులు నిర్వహిస్తున్న వంశీ (పోలీస్ కానిస్టేబుల్) గ్రే హౌండ్స్ లో విధులు నిర్వహిస్తున్న సమయంలో అత్యుత్తమ కర్తవ్య నిర్వహణ, అసమాన ధైర్య సహసలను ప్రదర్శించినందుకు గాను ప్రసిడెంట్ మెడల్ అఫ్ గ్యాలెంట్రీ వరించింది. స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్యాలెంట్రీ మెడల్ ను ప్రదానం చేశారు. ఈ సందర్బంగా మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు వంశీ ని అభినందించారు.

## వృద్ధాశ్రమంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సేవా కార్యక్రమాలు....



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 15:** శివ్వంపేట మండలంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో నరసాపూర్ లో గల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్ల పంపిణీ,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 15:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన మంగలి శ్రీనివాస్ కు గత కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ జరిగింది,చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 60 వేల రూపాయల చెక్కును వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవతో నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి,యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్,చేతుల మీదగా బాధిత కుటుంబానికి చెక్కు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్ర లస్మయ్య,బుర్ర రామ బాలేష్,పిల్లి మధు,పెద్దపులి సతీష్,కరుణాకర్ రెడ్డి,దినేష్ రెడ్డి,పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,పిల్లుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలు గౌడ్,యూత్ ఉపాధ్యక్షులు రవీందర్,కమ్మరి వినయ్,పిల్లి నరేష్,పిల్లి సుధాకర్,మస్కూర్ కన్నయ్య,బండారి శ్రీకాంత్,సంద్ర విష్ణు,నరసింహులు,కమ్మరి శివ శంకర్,బుర్ర వినయ్,విష్ణు వర్ధన్ రెడ్డి,పిల్లి ప్రవీణ్,తదితరులు పాల్గొనడం జరిగింది..

# కృష్ణం వందే జగద్గురుం,

, ప్రపంచ గీతలు మార్చిన గీతా చార్యులు,,,
, నమ్మినవారికి అభయా హస్తం,,
, అధర్మాన్ని నిర్మూలించి ధర్మాన్ని గెలిపించాడు,,,,,
అడుగడుగున గండాలను ఎదిరించి నిలిచాడు,,,,
వేణుగాన లోలుడు మదన గోపాలుడు,,,,
రాక్షసులను సహవరించి సమాజాన్ని సవరించాడు,,,
రాయబారని నడిపాడు గీత బోధ చేశాడు,
,,,, కృష్ణ మార్గం వేళ్ళ తరాలకు సుమార్గం,,,,,





రామాయంపేట ఆగస్టు 15 కృష్ణం వందే జగద్గురుం ఇదే యోగాచార్యులు చూపిన మార్గం. పుట్టింది చెరసాల పెరిగింది రేపల్లె . పసితనములో మేన మామ కంసుడు ఎన్నో రకాలుగా చంపాలని ఎందరో రాక్షసులను పంపించాడు. శిశువుగానే మామ పంపిన దుండగులను రాక్షసులను తుద ముట్టించాడు. మన్ను తిన్న నోటిలో విశ్వంతరాలను యశోదకు చూపి అబ్బురపరిచాడు. అష్టమ గర్భంగా జన్మించి రేపల్లెకు చేరాడు. ఎన్నో అవంతరాలను అడుగడుగున గండాలను ఎదిరించి ప్రపంచానికి కూడా అధర్మాన్ని న్యాసనం చేసి సుధర్మాన్ని స్థాపించాడు. జరాసంధుడు కీచకుడు శిశుపాలుడు దుర్యోధనుడు దుశ్శాసనుడు సైంధవుడు పౌండ్రిక వాసుదేవుడు యవ్వన మహెూదారులను తొలగించి ద్వాపరయుగం ధర్మం నెలకొల్పాడు. అనాధలైన పాండవులను అకారణంగా హింసిస్తూ దుర్యోధనుడు వారిని చంపాలని పన్నాగాలను ఎప్పటికప్పుడు గ్రహించి వారిని రక్షించి యుగ ధర్మాన్ని కాపాడాడు. సోదరిగా ద్రౌపదిని మానప్రాణాలను కాపాడాడు. ఆమె ప్రతిజ్ఞ కోసం రాయబారాన్ని కూడా మార్చి వేశాడు రథసారథి ఒంటి చేత్తో భారత యుద్ధాన్ని సమాప్తం చేశాడు. ద్రౌపతికి నిండు సభలో జరిగిన అవమానాన్ని చూస్తూ అడ్డుపడని ధర్మ వీరులైన కురు పితామహుడైన గురు ద్రోణాచార్యుని దానకర్ణుని కూడా భారత యుద్ధంలో మట్టు పెట్టాడు. ఒక అన్యాయాన్ని చూస్తూ అన్ని ఉండు కూడా అడ్డుపడకపోవడం తీరని ద్రోహం గా పరిగణించాడు. అందుకే ఎంతటివారైనా వారు శిక్షించబడే వారిని తెలిపారు వెదురు కట్టేతో వేణుగా మలిచి మధురమైనసంగీతానికి శ్రీకారం చుట్టాడు. పశు పాలకుడుగా పశువులకు సంగీతాన్ని అందించి పరవశింప చేశాడు. సత్యజిత్తు వేసిన నిందను స్వీకరించి శమంతకమణిని వెతికి తెచ్చాడు అధర్మ మార్గాన అధర్ములకు బాసట గానిలిచే బంధువులు తాతలు అన్నలు గురువులు అందర్నీ సంహరించవలసిందేనని యుద్ధ రంగం నుండి వెడలిపోతున్న అర్జునునికి గీతోపదేశం చేసి దిశా నిర్దేశం చేశాడు. ఆ గీత సారం ఉత్తమ మానవ నిర్మాణ సారాంశమని ఆ గితే నేటికీ ప్రపంచానికి ఆచరణ యోగమై కొనసాగుతున్నది 18 భాగాలలో భక్తియోగం కర్మయోగం యోగం వీటన్నిటితో అద్భుత యోగాలను అందించాడు. గీత సారం మోక్ష సాధనంగా యోగ పురుషునిగా మారుస్తుందని శ్రీకృష్ణుడు నిరూపించాడు పసితనంలో రేపల్లె వాసులను అలరించి గోపికలకు జ్ఞాన బోధ చేశాడు. గురువు సందీపునికి పుత్రషోకం లేకుండా గురుదక్షిణ ఇవ్వడం కృష్ణ పరమాత్మునికి దక్కుతుంది అష్టమి రోజున జన్మించి నమ్మిన వారికి లోకంలో ఉన్న ధర్మాత్ములకు భక్తులకు యోగులకు మునులకు ధర్మరక్షణ చేశాడు. అనితర సాధ్యమైన సాధ్యాలను సాధించినందుకు అతన్ని అవతార పురుషుడని చెప్పుకోక తప్పదు. ఆయన జన్మాష్టమిని భక్తులు పరవశంతో పరవశిస్తూ పూజలు నిర్వహిస్తున్నారు. రామాయంపేట పట్టణంలో ఎంతో పవిత్రంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు

## రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం

వీరనగర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు
సీనియర్ నాయకులు ఉప్పర్ స్వామి



**రాయపోల్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి.** రైతులకు యూరియా సరఫరా సకాలంలో అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వీరనగర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉప్పర్ స్వామి ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూగత పది సంవత్సరాలుగా కెసిఆర్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకొని రైతులకు ఎరువులు విత్తనాలు సకాలంలో అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు యూరియా కావాలంటే నిత్యం నరకయాతన పడుతున్నట్లు ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఆగమాగం ఉందని. సావుకు నీళ్లు అందించడం లేదని. సమయానికి ఎరువులు ఇవ్వడం లేదని. రుణమాఫీ. రైతు భరోసా పూర్తిగా కాలేదని. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పని తీరుపై రైతులు ఆగ్రహంతో ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు రైతుల కొరత లేదని చెప్తున్నారని.. మరోవైపు షాపుల వద్ద యూరియా ఎందుకు అందుబాటులో లేదని ఆయన ప్రశ్నించారు. రోజురోజుకు రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో. రైతుల్లో అసంతృప్తి నేలకోందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు. రైతులు భూస్థాపితం చేయడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియాను అందించాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన రోడ్లపై ధర్నాలు రాస్తారోకోలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని ఉప్పర్ స్వామి పేర్కొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ



**మెదక్ (ప్రజాజ్యోతి )** ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాడు అధ్యక్షులు జనార్ధన్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మాజీ క్యాషియర్ నాగులాగారి శివకుమార్ గౌడ్, వర్కింగ్ తారక్ సీన్, బిక్షపతి, నరహరి, వెంకటగౌడ్, నవీన్ ముత్యం రావ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శివ్వంపేటలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.




**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 15:** శివంపేట మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్, కార్యాలయంల వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆయా శాఖల అధికారులు జాతీయ జెండానుఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఎమ్మార్వో కమలాద్రి చారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ,రక్షకభట నిలయంలో ఎస్సై మధుకర్ రెడ్డి,పిఎసిఎస్ కార్యాలయం వద్ద పిఎసిఎస్ సీఈవో మధు,ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ బుచ్చనాయక్,శాఖ గ్రంధాలయం వద్ద అర్చన,గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి రమాదేవి,వివిధ కార్యాలయంల వద్ద వివిధ అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.

## జెండా ఎగరాలంటే వాగు దాటాల్సిందే



**సిర్గాపూర్ ఆగస్టు 15(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గైరాన్ తండా ఉపాధ్యాయులు స్వతంత్ర్య దినోత్సవ వేడుకలకు జరుపడానికి పాఠశాలకు వెళ్లాలంటే తిప్పలు పడుకుంటా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో సిర్గాపూర్ మండల పరిధిలోని గైరాన్ తండాకు వెళ్లాలంటే వాగు దాటాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం తండా వాసులకు తిప్పలు తప్పట్లేదు. శుక్రవారం పాఠశాలలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలకు వెళ్తున్న ఉపాధ్యాయులు వాగు దాటేందుకు ఇబ్బంది పడ్డారు. 79 ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో ఇలాంటి దుస్థితి ఏంటని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# యూరియా కోసం రైతుల హరిగోస

వ్యవసాయ అధికారులపై రైతన్న ఆగ్రహం

**లరాయపోల్ ఆగస్టు 15 ప్రజా జ్యోతి.** వ్యవసాయ పనులు వదులుకొని మండలంలోని ఆయా గ్రామాల రైతులు యూరియా కోసం నిత్యం అరిగోస పడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్. రాయపోల్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ కు రెండు బ్యాగులు ఇవ్వడంతో పాటు దానికి తోడు నానో ఏరియా అంటగడుతున్నట్లు రైతులు వాపోతున్నారు. మండలంలోని మొక్కజొన్న. వరి. పత్తి. ఇతర కూరగాయలకు యూరియా ఎంత మేరకు అవసరం ఉందో అంచనా వేయడంలో వ్యవసాయ శాఖ అధికారులు ముందు చూపు లేక ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వకపోవడం వలన ఈ పరిస్థితి నెలకొన్నదని పలు గ్రామాల రైతులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా రాయపోల్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ కేంద్రంలో తనిఖీలు నిర్వహించినప్పుడు పలు గ్రామాలు రైతులు తమ గోడును చెప్పుకున్నారు. అయితే యూరియా మోతాదు మించి వాడవద్దని



రైతులకు సూచించారు. పది ఎకరాలు ఉంటే రెండు బస్తాలు. రెండు ఎకరాలు ఉంటే రెండు బస్తాలు ఇవ్వడంతో తమకు ప్రతిరోజు ఇబ్బందులు తప్పడం లేదని. పనులు వదులుకొని. తిండి తిప్పలు లేక షాపుల వద్ద రెండు బస్తాల యూరియా కోసం రోజుల తరబడి ఉండడం గత పది సంవత్సరాలు ఎప్పుడు చూడలేదని పలు గ్రామాలు రైతులు చెప్పారు. పంటలకు అవసరమైన ఎరువులను వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసి అందుబాటులో ఉంచాలని వారు కూడా పట్టించుకోవడంలేదని. కనీసం టోకెన్ సిస్టం కూడా పెట్టకపోవడం వలన సామాన్య రైతులకు యూరియా అందడం లేదు రైతులు ఆగ్రహంతో ఉన్నారు. తమకు యూరియా ఇవ్వకుంటే రోడెక్కాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు స్పష్టం చేశారు.

## వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరీ ఫైయర్ అందజేసిన

బిజెపి మాజీ మండల అధ్యక్షులు జిల్లా నాయకులు రాజాగారి రాజా గౌడ్

**రాయపోల్ ఆగస్టు 15 ప్రజాజ్యోతి** విద్యార్థులు చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు నిర్మించుకోవచ్చని రాయపోల్ మండల బిజెపి మాజీ అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామ ప్రజలకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మహనీయులు దేశ స్వతంత్రం కోసం తమ ప్రాణాలను అర్పించారు. వారి ఆశయాలు సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. చదువుతోనే భవిష్యత్తు మారుతుందని తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందన్నారు. పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి రూ.15 వేలు విలువగల వాటర్ ప్యూరిఫైయర్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజా గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఏపీపీసి చైర్మన్ నర్సవ్వ, ఉపాధ్యాయులు రజిని, సుధాకర్, వరప్రసాద్, రాజయ్య, మోహన్, కరుణాకర్, ఇంద్రసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పంద్రాగస్టు పండుగ

**జగదేవపూర్: ఆగస్టు 15(ప్రజాజ్యోతి)** 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ నిర్మల, మండల కార్యాలయం ముందు ఎంపీడీవో రామిరెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై కృష్ణారెడ్డి, పిఎసిఎస్ కార్యాలయం ముందు చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంఈఓ




కార్యాలయం ముందు ఎంఈఓ మాధవరెడ్డి, ఐకెపి కార్యాలయం ముందు ఏపీఎం నరసయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా పార్టీల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య యాదవ్ జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, కుల సంఘాలు, ఆధ్వర్యంలో జెండా పండుగని నిర్వహించారు మాస్టర్ మైండ్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు జగదేవపూర్ లో 400 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ పాఠశాలలో విద్యార్థులు మహనీయుల వేషాధారణలతో సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

## ఉత్తమ సేవా పథకం అందుకున్న ఏ ఎస్ ఐ గాలయ్య.



**అల్లాదుర్గం ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. 79వ స్వాతంత్ర దినోత్సవం పరిష్కరించుకొని పోలీస్ శాఖ లో ఉత్తమ సేవలు అందించినందుకు , అల్లాదుర్గం ఏఎస్ఐ గాలయ్య, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పథకాన్ని అందుకున్నారు.. పోలీస్ శాఖలో గత ఎన్నో ఏండ్లుగా ప్రజలకు సేవలు అందిస్తూ, అంకితభావంతో పనిచేస్తూ, విధి నిర్వహణలో నేరాల నియంత్రణలో తన వంతు సహకారాన్ని అందిస్తున్నందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఉత్తమ సేవా పథకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సేవ పథకంతో పొందడం ఎంతో ఆనందాన్ని అనుభూ తినిస్తుందని, ప్రజలకు ఉత్తమ సేవలందించడం తన వంతు బాధ్యత అని తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవం పురస్కరించిన విద్యార్థులకు ఆటల పోటీలు



**అల్లాదుర్గం ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.. కబడ్డీ ,కోకో, రన్నింగ్, క్యారం, పోటీలు నిర్వహించి హాస్టల్ వార్డెన్ కిషోర్ జోషి, విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ హాస్టల్ సిబ్బంది నీలి శివయ్య తదితరులున్నారు.

## మంత్రి చేతుల మీదుగా ఉత్తమ జాతీయ ఉపాధి హామీ ఉద్యోగి అవార్డు.

టెక్నికల్ అసిస్టెంట్ ఎస్. శ్రీనివాస్.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల ఉత్తమ జాతీయ ఉపాధి హామీ అవార్డు పొందిన టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్. మండలం లో జాతీయ ఉపాధి హామీ శాఖ లో విధులు నిర్వహిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ కు జాతీయ ఉపాధి హామీ ఉత్తమ ఉద్యోగిగా అవార్డును 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డును అందుకున్నారు.

## అందరిని ఆకట్టుకున్న ఆపరేషన్ సింధూర్ చిత్ర పటం




**సిర్గాపూర్ ఆగస్టు 15(ప్రజాజ్యోతి)** :సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులు వివిధ రంగులతో వేసిన ఆపరేషన్ సిందూర్ చిత్రం అందర్నీ ఆకట్టుకున్నాయి. అంతకుముందు స్థానిక ప్రిన్సిపాల్ సంతోషి కుమారి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించారు. పహల్గాంలో ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టగా సక్సెస్ అయిందని ప్రిన్సిపాల్ సంతోషి కుమారి తెలిపారు.

# వెంకట్రావుపేట్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తొగుట ఆగస్టు15( ప్రజా జ్యోతి):** మండలం లోని వెంకట్రావుపేట లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణలార్పించిన భగత్ సింగ్, లాలాలాజపతి రాయ్, అల్లూరి సీతారామరాజు, ఉద్దం సింగ్ మొదలైన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్యం అని గుర్తుచేసుకున్నారు.గ్రామ పంచాయతీ, అంగన్వాడీ కేంద్రాలు, ఐకేపీ కేంద్రం, రైతు వేదిక, పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపారు. అంబేద్కర్ సమతా యూత్ ఆధ్వర్యంలో లో సమతా యూత్ అధ్యక్షుడు జంగపల్లి నరేష్ జాతీయ పతాకావిష్కరణ చేశారు .కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యం లో వేడుకలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సమతా యూత్ సభ్యులు, గ్రామస్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జండా పండుగ





**హుస్నాబాద్ ఆగష్టు 15 ( ప్రజా జ్యోతి ):** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రశ్నించుకొని హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా జెండా పండుగ వేడుకలు జరిగాయి. ఆర్డీవో కార్యాలయంలో పట్టణంలోని హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా స్వీట్ పంచుకుని సంబరాలు నిర్వహించారు. కోర్టు ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని ప్రిన్సిపల్ సివిల్ కోర్టు జడ్జి బి. రేవతి జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎగ్గొజు సదానందం, బోయిన సురేష్, ఉప్పరపల్లి సంపత్, పిట్టల దేవదాస్, న్యాయవాదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఏసిపి కార్యాలయంలో హుస్నాబాద్ ఏసీపి సౌదారపు సదానందం జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు.అనంతరం విధి నిర్వహణలో జవాబుదారితనం ఉండాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ లో పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో సీఐ కొంద్రు శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిజాయితీగా పని చేస్తూ ప్రజల మన్ననలు ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌస్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, ఏ ఎస్సై లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన విద్యార్థులకు స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్,మాజీ వైస్ చైర్మన్ ఐలేని అనిత, కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత, చిత్తారి పద్మ, వల్లపు రాజు, పున్న సది లావణ్య, బూరుగు కృష్ణస్వామి, గడిపే బాలు , బత్తుల రవీందర్, రజిత అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు ఇవ్వలేకపోతే గద్దె దిగాలి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**నంగునూరు( ప్రజా జ్యోతి)** నంగునూరు మండలంలోఎరువులు ఇవ్వడం చేత కాకుంటే ముఖ్యమంత్రి రాజీనామా చేసి గద్దె దిగాలని మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పర్యటనలో భాగంగా శుక్రవారం పాలమాకుల ప్రాథమిక వ్యవసాయ సంఘం వద్ద ఎరువుల కోసం క్యూలో ఉన్న రైతులను చూసి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు రైతుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై హరీశ్ రావు ఫైర్ అయ్యారు. రాష్ట్రం లో ఎక్కడ చుసిన ఎరువుల కోసం రైతుల క్యూ లైన్లు కనపడుతున్నాయని చెప్పారు. ఎన్నికలప్పుడు తిరిగిన కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ఇప్పుడు ఎరువుల కోసం రైతులక్యూ లైన్ల వద్దకుకు రావాలని డిమాండ్ చేశారు. పదేళ్ల కేసీఆర్ హయాంలో కనపడని లైన్లు ఇప్పుడు ఎందుకు కనపడుతున్నాయని ప్రశ్నించారు. చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒకరినొకరు విమర్శించడం మాని రైతులకు ఎరువులు కొరత తీర్చాలని రిమాండ్ చేశారు. 16 మంది ఎంపీలుగా గెలిచి రాష్ట్రానికి గుండు సున్నా తెచ్చారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కు ఎరువులు పోతుంటే, 14 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తెచ్చిన మార్పు.. పదేళ్ల లో ఎరువుల కోసం లేని క్యూ లైన్లలో నిలబడలేక రైతులు చెప్పులు పెట్టే పరిస్థితి తెచ్చింది అన్నారు.

# మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 15 :** మండలంలోని అన్ని గ్రామాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి కె ప్రవీణ్, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బోయిని సౌజన్య, మండల వనరుల కేంద్రంలో విద్యాధికారి మహతిలక్ష్మి, పలు గ్రామ పంచాయితిల వద్ద ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలలో అధికారులు, సిబ్బంది, పలు పార్టీల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**హుస్నాబాద్, ఆగస్ట్ 15 ( ప్రజా జ్యోతి ) :** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాలాపన చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బంక చందు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎందరో మహానుభావులు శక్తి యుక్తులు ధారబోసి స్వరాజ్యపాలన అందించారని అన్నారు. మహనీయుల సాగుతుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,గట్టు రాములు,వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, పెరుమండ్ల నర్సాగౌడ్, బిక్యానాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా 79వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. త్యాగదనుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి అన్వర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్,మాజీ ఏఎంసీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, ఆకుల వెంకన్న పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అణభేరి సింగిరెడ్డి అమరుల భవనంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి,జాతీయ గీతాపన చేశారు అనంతరం మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు అండగా నిలవాలి





**అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సిద్దిపేట ఆగష్టు 15 ( ప్రజా జ్యోతి ):** ప్రతి తెలంగాణ బిడ్డ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం రోజున 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తుంది ఇది నిరంతర ప్రక్రియ అని,కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగింది నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది.. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి అయ్యాయి. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం.రైతు రుణమాఫీ పూర్తి చేశాం రాజీవ్ ఆరోగ్య శ్రీ నీ 5 - 10 పక్షాలకు పెంచుకున్నాం.. అదనపు చికిత్స లు యాడ్ చేశా ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుంది వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నాం సన్న వడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నాం ఈ నెల లో జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటున్నాం రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని ఆర్జించాలి చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ను మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు.. సోలార్ ,బస్సులు ,ఇందిరా క్యాంటీన్ లకు యజనులుగ మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తుంది వన మహోత్సవంలో బాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటెలా కార్యక్రమాలు చేపడుతున్నాం గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయి జిల్లాను రోడ్లు ,మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామగా ముందుచుతాం వైద్య శాఖ తరుపున పల్లె దవాఖాన లు ,బస్తీ దవాఖాన లు ద్వారా చికిత్స అందిస్తున్నాం హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నాం ఏఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధన జరుగుతుంది త్వరలో హుస్నాబాద్ కేంద్రంగా కబడ్డీ అకాడమీ తీసుకొస్తున్నాం గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచుకున్నాం..నాణ్యమైన భోజనం అందిస్తున్నాం మహిళా ,శిశు సంక్షేమ శాఖ ల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాంసఖి కేంద్రాలు ,చేనేత ,జౌళి కేంద్రాలు చేనేత లకు ప్రభుత్వం అండగా ఉంటూ చేత వస్త్రాలకు ప్రోత్సాహం అందిస్తున్నాం పట్టణ పెదకరిక నిర్మూలన ద్వారాసిద్దిపేట ,గజ్వేల్,హుస్నాబాద్ , దుబ్బాక అనేక ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత ,5 లక్షల తాటి మొక్కలు పెంచేలా చర్యలు తీసుకున్నాం గ్రామ్మాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలి..ఎవరైనా మత్తు బానిస అవుతుంటే 1908 కి కాల్ చేయాలి తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండేల ప్రభుత్వం సంకల్పం తీసుకుంది తెలంగాణ భవిషత్ బాగుండాలి అంటే ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలి. .కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి,పోలీస్ కమిషనర్ అనురాధ,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిద్దిపేట జిల్లా ( చైర్మన్ లింగమూర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు టై బెల్టు, ఐడి కార్డులు పంపిణీ

**జగదేవపూర్: ఆగష్టు 15(ప్రజాజ్యోతి)**౦జగదేవపూర్ మండలం వట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు భూమ విజయ్ కుమార్ ఆద్వర్యంలో రూ. 70 వేల విలువ సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో బెంచ్ లు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ మన ఊరు మన బడి లక్ష్యంగా సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరోజ మాట్లాడుతూ పాఠశాలకు సేవలు చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత గ్రామస్తులదేనని చెప్పారు.




విద్యార్థులకు మంచి చదువు అందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని వివరించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి రాములు, నాయకులు కనకయ్య, ఎల్లయ్య, పాండు, శివారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుఆశీస్సులు తీసుకున్న

అనగోని పరశురాములు గౌడ్



**సిద్దిపేట ( ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అనగోని పరశురాములు గౌడ్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. హరీష్ రావు శాలువా కప్పి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం అందుకున్న అంగన్వాడీ టీచర్



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 15:** రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 15, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ప్రభుత్వ ఉద్యోగులకు వారి పనితీరును అభినందిస్తూ ప్రశంస పత్రాలు అందించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆగస్టు 15 శు క్రవారం రోజున సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన శీలం స్వప్న హుస్నాబాద్ సెక్టార్ నుండి ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ఎంపికై రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జిల్లా కలెక్టర్ హైమావతి, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలతో పాటు , బేగంపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, స్వప్నకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి

**ంవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ**

**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 15** దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది మహనీయులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేశారని, ప్రతి భారతీయుడు అటువంటి మహనీయుల త్యాగాలను స్మరించికోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ అన్నారు.79వ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా పులి కృష్ణ మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్య సమరయోధులను మనమందరం స్మరించుకోవాలన్నారు.

# యూరియా కోసం అన్నదాతల గోస




రోజుల తరబడి ఎదురుచూసిన యూరియా బస్తాలు దొరకని వైనం.
ఒకరికి రెండు బస్తాలే...
డిమాండ్ కు సరిపడా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం.....

**మిడిదొడ్డి :ప్రజా జ్యోతి :ఆగష్టు :15** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి యూరియా కోసం రైతులు క్యూ లైన్‌లో నిలబడ్డారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. యూరియా కోసం రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మిరుదొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఉదయం కోపరేటివ్ సొసైటీ సెంటర్లకు చేరుకొని రెండు బ్యాగుల యూరియా కోసం వ్యవసాయ పనులు వదులుకొని నానా తంటాలు పడుతూ యూరియా కోసం అరి గోస పడుతున్నారు. వ్యవసాయ అధికారులు ఒకవైపు యూరియా కొరత లేదని చెబుతున్నప్పటికీ.. మరోవైపు కోపరేటివ్ సొసైటీ సెంటర్ల వద్ద రైతులు యూరియా కోసం క్యూ లైన్‌లో ఉండడంతో పరిస్థితి ఏ విధంగా ఉందో తెలిసిపోతుంది. పంటలకు అవసరం ఉన్నప్పుడు యూరియాను సరఫరా చేయాలని వివిధ గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులు వేసిన పంటల అంచనాలకు అనుగుణంగా యూరియాను అందుబాటులో ఉంచితే తమకు ఈ కష్టాలు వచ్చేవి కావని రైతులు వాపోతున్నారు. రెండు బ్యాగుల యూరియా తీసుకుంటే కచ్చితంగా నానో యూరియాను తీసుకోవాలని కరాకండిగా చెప్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నానో యూరియా వాడకంపై అవగాహన లేని రైతులు దిక్కుతోచని స్థితిలో కొనుగోలు చేసి తీసుకుంటున్నారు. ఇప్పటికైనా రైతులకు అవసరపడే యూరియాను సరఫరా చేయాలని రైతులు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక చాలా గ్రామాల రైతులు యూరియా దొరకకపోవడంతో నిరాశతో వారి గ్రామాలకు తిరిగి వెళ్లిపోయారు. యూరియా దొరకని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోజులు పడిగాపులు కాసినా ప్రయోజనం లేకుండా పోయిందని పలు గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియాను అందించాలని మిరుదొడ్డి మండలంలోని ఆ గ్రామాలకు చెందిన రైతులు డిమాండ్ చేస్తున్నారు..

## భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటం

**-సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని:** భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటమని, ఎందరో త్యాగాలకు ప్రతీక అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సహకార సంఘ కార్యాలయ ఆవరణలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో త్యాగాలకు ప్రతీక మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని అన్నారు.అహింస సిద్ధాంతాన్ని నమ్మి ఏకతాటిపై నడిపించిన గాంధీ కోట్లాది మంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపారన్నారు. సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్ గురు వంటి ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారనీ అన్నారు.స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని అన్నారు. సంఘం ద్వారా రైతులకు అన్ని రకాల సేవలందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి మొనీడయ్య, దేవల్ల విజయ్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, ప్రముఖ న్యాయవాది ఇనుముల సతీష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ, మాజీ ఉపాధ్యక్షులు శ్రీపతి బానయ్య, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి, మూల పురుషోత్తం రెడ్డి,వొడ్నాల శ్రీనివాస్, అజీమ్ ఖాన్ ,ఎక్కటి అనంతరెడ్డి, సాదుల శ్రీకాంత్, అక్కపాక సది, గుండా రాజు, గుండా పాపారావు, రామడుగు మారుతి, గోటికారి కిషన్, రవితేజ, ఆకుల శ్రీనివాస్, మేడగొని రాజమౌళి గౌడ్,పర్షవేణి మోహన్, గొల్లపల్లి శ్రీనివాస్, అంకుష్ విజయ్ కుమార్, కొట్టే రమేష్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, నక్క నాగేంద్ర శంకర్,సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ స్టేడియంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మణుగూరు** : మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా నేతాజీ వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రావులపల్లి రామ్మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నేతాజీ వాకర్స్ క్లబ్ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మణుగూరు ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ వైద్యులు సునీల్ రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో వాకర్స్ మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని 35 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రామ్మూర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది రక్తం దొరకక ప్రాణాలు కోల్పోతున్నారని ఈ రక్తదాన శిబిరం ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టొచ్చని అన్నారు. నేతాజీ వాకర్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి వడ్డానం రమేష్, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఎన్. విజయభాస్కర్ రెడ్డి,పుచ్చకాయల శంకర్,కటకం సతీష్ యాదగిరి గౌడ్, జాయింట్ సెక్రెటరీ రాజేంద్ర ప్రసాద్, శంకర్, అమర కిరణ్, ఏలియా, రామ్ రెడ్డి, నాగేశ్వరరావు, సుమన్, అలవాల రాంబాబు, దేశబోయిన తిరుపతిరావు, వంగా సంతోష్, తిరుమల శ్రీనివాసరావు, కనుకు రమేష్, రామకృష్ణ,రావులపల్లి ప్రభాకర్ తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు

## 'శాతవాహనలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ :** శాతవాహన విశ్వవిద్యాల యంలోని పరిపాలనా భవనంలో ఉపకు లపతి ఆచార్య ఉమేష్ కుమార్ జాతీయ పతాకం ఎగరవేసి ఉద్యోగులకు, విద్యా ర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సమాజాన్ని విద్యతోనే మార్చాలని, ఆ విద్యను అభ్యసించాలంటే విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని వాటి కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తాయని

## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ

**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 15** దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది మహనీయులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేశారని, ప్రతి భారతీయుడు అటువంటి మహనీయుల త్యాగాలను స్మరించికోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ అన్నారు. 79వ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పులి కృష్ణ మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్య సమరయోధులను మనమందరం స్మరించుకోవాలన్నారు. మండల ప్రజలకు, రైతులకు, అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పులి సంతోష్, మల్లేశం, రాజు, మచ్చ కుమార్, సత్తిరెడ్డి, పోచయ్య, ప్రభాకర్, రాములు, మల్లికార్జున్, మల్లేశం, సంతోష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి
కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.

**గోదావరిఖని :** గోదావరిఖనిలోని కృష్ణవేణి పాఠశాల అడ్డగుంటపల్లి లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్క రించుకొని కృష్ణవేణి పాఠశాలలో, వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాల ను సమర్పించి తరంతరం జాతీయ పతాకమును ఎగరవేయడం జరిగినది. డైరెక్టర్ శ్రీ శ్రీమతి మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మా కృష్ణవేణి సంస్థలలో ఏ ఐ టెక్నాలజీ విజయవంతంగా సాగుతున్నందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించడం జరిగినది . తరగతి వారీగా విద్యార్థులకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగినది. విద్యార్థులు ఉపన్యాసాలు కూడా ఇవ్వడం జరిగినది మరియు విద్యార్థులు దేశభక్తి నాయకుల వేషధారణలో కూడా పాల్గొనడం జరిగినది. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో దేశభక్తిని ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పార్టీ మారడంలేదు

**పైలట్ రోహిత్ రెడ్డి**

**వికారాబాద్ :** ఇటీవల తన పలు మీడియాలలో , పత్రికలలో తాను పార్టీ మారుతున్నట్లు వచ్చిన కథనాలను వికారాబాద్ జిల్లా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విదేశాల నుంచి వీడియోలను రిలీజ్ చేశారు.